క్లుప్తంగా

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డిలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఏబీవీపీ నాయకులు ఏబీవీపీ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు జాషువా, వంశీ, విద్యాసాగర్, మహేష్ తదితరులున్నారు.

అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులకు సన్మానం



కామారెడ్డి టౌన్/కామారెడ్డి అర్బన్ : జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయానికి సంబంధించి నూతనంగా ఎన్నికైన అయ్యప్ప సేవా సంఘం అన్న ప్రసాద సేవా సమితి కమిటీ సభ్యులను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. అయ్యప్ప ఆలయ సేవా సమితి అధ్యక్షులు నస్కంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షులు పట్నం రమేష్, కోశాధికారి సోమిశెట్టి నారాయణ, అన్న ప్రసాద సేవా సమితి అధ్యక్షులు మానస రాజేందర్, కార్యదర్శి భాన రఘుకుమార్, కోశాధికారి మోతుక్కు శ్రీనివాస్‌లను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్‌రావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ కార్యదర్శి శనిశెట్టి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అపరిశుభ్రత



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాథమిక పాఠశాల కుళాయి వద్ద మురికి నీరు, బురదతో దుర్గంధం వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుళాయిల వద్ద మురికితో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది విద్యార్థులు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాల టీచర్లు స్పందించి పాఠశాలలో పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చెత్తను ఆరుబయట వేయవద్దు




సదాశివనగర్(ఎల్లారెడ్డి) : చెత్తను ఆరుబయట వేయవద్దని జీపీ కార్యదర్శి ప్రశాంత్ సూచించారు. మంగళవారం మండలంలోని పద్మాజీవాడి చౌరస్తాలోని కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను జీపీ సిబ్బందితో కలిసి తొలగించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుండీల్లోనే చెత్తను వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును బాగు చేయించండి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలకు వెళ్లే అధ్వానంగా తయారైన రోడ్డును బాగు చేయించాలని పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. తాడ్వాయి–చందాపూర్ రహదారి నుంచి హాస్టల్ వరకు ఉన్న రోడ్డు అధ్వానంగా తయారై గుంతలమయంగా మారిందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును బాగు చేయించాలని కోరుతున్నారు.


ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండలంలోని కాటేపల్లి గ్రామంలో కుమ్మరి కుంట సమీపంలోని రోడ్డుకు ఆనుకున ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తీగలు కిందికి వేలాడుతుండగా వాటికి చెట్ల కొమ్మలు పూర్తిగా కప్పేశాయి. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి అప్పుడప్పు మెరుపులు కూడా వ స్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. పశువుల ప్రాణాలకు కూడా ముప్పు పొంచి ఉంది. అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చెట్లకొమ్మలను తొలగించాలని, వైర్లను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

వామ్మో.. వానరాలు

- ప్రతి గ్రామంలో కోతులతో ఇబ్బందులు
- ఇళ్లను గుల్ల చేస్తున్నాయి..
- పంటలనూ నాశనం చేస్తున్న వైనం



బీబీపేటలో ప్రధాన రహదారిపై తిరుగుతున్న కోతులు



బీబీపేటలో ఇళ్ల మధ్య సంచరిస్తున్న వానరాలు

బీబీపేట : జిల్లాలో కోతుల బెడదకు ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లోకి చొరబడి దాడులకు పాల్పడుతున్నాయి. రోడ్లపై వానరాలు గుంపులు గుంపులుగా ఉండడంతో వాహనదారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో పరిస్థితి మరీ తీవ్రంగా ఉంటోంది. కోతుల దాడిలో గాయపడి ఆస్పత్రుల పాలవుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

తలుపులు తెరిస్తే అంతే..

గ్రామాల్లోని ఇళ్ల తలుపులు తెరిచి ఉంటే వారి ఇళ్లు గుల్ల అయినట్లే. కోతులు గుంపులుగా చొరబడి ఆహార పదార్థాలను, కూరగాయలు, వంట సామగ్రిని ఎత్తుకెళ్తున్నాయి. పెంకుటిళ్ల పైకప్పులను ధ్వంసం చేస్తున్నాయి. మొక్కలను పాడు చేస్తున్నాయి. వాటి బాధపడలేక భయంతో తలుపులు మూసుకొని ఉండాల్సిన పరిస్థితి. పిల్లలను బయటకు పంపాలంటే జంకుతున్నారు. కోతులను బెదిరించే ప్రయత్నం చేస్తే మీదపడి కరుస్తున్నాయి. ఇంటి ముందు పూల కుండీలను ధ్వంసం చేస్తున్నాయి. మొక్కలు పీకేస్తున్నాయి. కోతుల బెడదకు కొందరు ఇంటికి జాలి కట్టి రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా..

జిల్లా కేంద్రంలోనే కాకుండా వివిధ గ్రామాల్లో ఇళ్లలోనే కాకుండా పంట చేన్లలో పడి పంటలను నాశనం చేస్తున్నాయి. పంట భూముల్లో కూరగాయల పంటలు పెడితే ఒక్క కూరగాయ కూడా పండడం లేదు. అటవీ సమీపంలోని చేన్లలోనూ కోతులుగుంపులుగా సంచరిస్తూ పంటలు నష్టపరుస్తున్నట్లు రైతులు వాపోయారు.

అధికారుల నిర్లక్ష్యం..

కోతులను పట్టేందుకు ప్రత్యేక బందాలు ఉంటాయి. వారికి ఒక్కో కోతికి కొంత డబ్బును పంచాయతీ వారు చెల్లించాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో పంచాయతీ అధికారులు వీటిపై పెద్దగా శ్రద్ధచూపడం లేదన్న విమర్శలున్నాయి. ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు పెద్దగా స్పందించడం లేదు. జిల్లాలో ఎక్కడా మంకీ ఫుడ్ కోర్టులు లేకపోవడం అడవుల్లో సరైన ఆహారం లభించకపోవడంతో గ్రామాల్లోకి వస్తున్నాయి. గ్రామాల్లోని పలువురు ఇప్పటికే వ్యవసాయ భూముల వద్ద పెట్టుకున్నట్లుగా సోలార్ వైర్‌ను ఇంటి చుట్టూ స్తంబాలతో కట్టి కోతుల బాధ నుండి తప్పించుకుంటున్నారు.

బయటకు రావాలంటే భయం

గ్రామంలో విచ్చలవిడిగా కోతులు తయారయ్యాయి. వాటి భయానికి బయటకు రావాలంటే భయంభయంగా రావాల్సి వస్తుంది. పిల్లలపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. చిన్నారులు, వృద్ధులు, మహిళలు పగటి పూట గ్రామాల్లో తిరిగే పరిస్థితి లేదు. – రంజిత్ గౌడ్, బీబీపేట

మొక్కలను సంరక్షించాలి



పట్టణంలో మొక్క నాటుతున్న డీఈవో రాజు

వనమహోత్సవంలో భాగంగా మంగళవారం జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో అధికారులు మొక్కలు నాటారు. – సాక్షి నెట్‌వర్క్



పిట్లం ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో..



భిక్కనూరు ఆస్పత్రిలో..



నస్రుల్లాబాద్‌లో..



సురాయిపల్లి ఊర చెరువు కట్టపై..



బోర్లంక్యాంప్‌లోని గురుకుల పాఠశాలలో..



నిజాంసాగర్ ఉన్నత పాఠశాలలో..

చెక్కుల పంపిణీ



కామారెడ్డి టౌన్ : కామారెడ్డి పట్టణ, మండల పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం లబ్ధిదారులకు కామారెడ్డి ఎమ్మెల్యే కే వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 88 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



భిక్కనూరు : ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందజేస్తున్న మధ్యాహ్నపథకం కింద పాఠశాలలో తప్పని సరిగా భోజనం చేసేలా చర్యలు తీసుకున్నట్లు భిక్కనూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనాథ్ అన్నారు. మంగళవారం ఆయన పాఠశాలలో మధ్యాహ్నభోజనంను రుచిచూసిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులకు మధ్యాహ్నభోజనంను అందించారు.

పార్టీలో కష్టపడ్డవారికే గుర్తింపు

బాన్సువాడ : ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని మంగళవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ మర్యాదపూర్వకంగా కలిసారు. షబ్బీర్‌అలీకి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. షబ్బీర్‌అలీ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. మాజీ జెడ్పీటీసీ ప్రదీప్‌పటేల్ ఉన్నారు.



షబ్బీర్‌అలీని సన్మానిస్తున్న కాసుల బాల్‌రాజ్

ఆధ్యాత్మికం

గోకుల్ తండాలో శీతల్ పండుగ



రామారెడ్డి: తండాలో సమృద్ధిగా పంటలు పండడంతో పాటు పశువజ్ఞాధులు సమృద్ధిగా ఉండాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం శీతల్ పండుగ నిర్వహిస్తామని తండా పెద్దలు పేర్కొన్నారు. మంగళవారం రామారెడ్డి మండలం గోకుల్ తండాలో శీతల్ పండగను తండాలోని యువతులు ఘనంగా నిర్వహించారు. తండా పెద్దలు, తండావాసులు పాల్గొన్నారు.

12న శ్రీవాసవి మాత మహా కుంకుమార్చన

కామారెడ్డి అర్బన్ : స్థానిక శ్రీవాసవీ మాత ఆలయంలో అమ్మవారి జన్మనక్షత్రం ఆషాఢ తొలి శుక్రవారం ఈనెల 12న ఉదయం 10–30 గంటలకు మహా కుంకుమార్చన, అన్నప్రసాదం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవీ మాత మహిళా పారాయణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 102 కిలోల కుంకుమతో 102 గోత్రనామాలతో 218 మందికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. వివరాలకు 9397323477 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

కాలభైరవుడికి ప్రత్యేక పూజలు



రామారెడ్డి : దక్షిణ కాశీగా వెలుగొందుతున్న విసనపల్లి రామారెడ్డి శ్రీ కాలభైరవుడి ఆలయంలో మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి స్వామివారికి నిర్వహించే భజన కార్యక్రమంలో భాగంగా భక్తులు స్వామివారి నామస్మరణతో ఆలయం మార్మోగింది. అర్చకులు కాలభైరవుడికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు గుప్తా, ఆలయ అర్చకులు రాచర్ల శ్రీనివాస శర్మ తదితరులున్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



భిక్కనూరు : మండలంలోని తిప్పాపూర్‌లోని లక్ష్మీ వేంకటేశ్వరాలయం అభివృద్ధికి కాచాపూర్ గ్రామానికి చెందిన వైద్య రామారావు–ప్రమీల దంపతులు అమృత్‌రావు–సంధ్య దంపతులు రూ. 30వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపల్లి సిద్ధరాములు, ఆలయ పూజారి వెంకట కృష్ణ తదితరులున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కుండీలోని నీటిని పారబోస్తున్న చైర్‌పర్సన్ ఇందుప్రియ

కామారెడ్డి టౌన్ : పట్టణ ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 4, 20వ వార్డులో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.కాలనీలో కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటుందని దోమల నివారణ కోసం ఇండ్ల ముందు టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలు తదితర వాటిలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డుల కౌన్సిలర్‌లు పిడుగు మమత, తయబ్ సుల్తానా, నాయకులు సాయిబాబా, సలీం, ఆర్పీలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

తుజాల్‌పూర్ వరకు బస్సు వేయాలి

బీబీపేట : విద్యార్థుల సౌకర్యార్థం తుజాల్‌పూర్ గ్రామం వరకు ఆర్టీసీ బస్సు నడిపించాలని కోరుతూ గ్రామానికి చెందిన విద్యార్థులు ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ లింగమూర్తికి వినతిపత్రం అందజేశారు. గతంలో తుజాల్‌పూర్ మీదుగా భూంపల్లి వరకు బస్సు నడిచేదని నెల రోజుల నుండి రావడం లేదని దీంతో ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బందులు అవుతున్నాయన్నారు. మల్కాపూర్ మీదుగా ఉదయం, సాయంత్రం తుజాల్‌పూర్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆ యనను కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే నడిపించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు.

ఏజెన్సీల సమస్యలు పరిష్కరించాలి



రామారెడ్డి: మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు పడుతున్న కష్టాలను సర్కార్ పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రామారెడ్డి తహసీల్దార్ లక్ష్మణ్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు వేతనాలు ఇవ్వడంతో పాటు బిల్లులను నెలనెలా విడుదల చేయాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకురాలు పోగుల ప్రమీల డిమాండ్ చేశారు.

రైతులకు రుణమాఫీ చేయాలి



భిక్కనూరు తహసీల్దార్ కార్యాలయ అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు



రాజంపేటలో..



తాడ్వాయిలో..

భిక్కనూరు : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భిక్కనూరు తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ కిసాన్ మోర్చా నేతలు అరగంట పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలని, ఎకరాకు రూ. 15వేలు కౌలు రైతుకు కూడా ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12వేలు ఇస్తామని తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం సూపరింటెండెంట్ నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు సందుగారి జైపాల్‌రెడ్డి, నేతలు రెడ్డిగారి రమేష్‌రెడ్డి, పిట్ల రాజయ్య, బస్వరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

రాజంపేట : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీని బేషరతుగా చేయాలని మండల బీజేపీ కిసాన్‌మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా జనరల్ సెక్రటరీ దేవిరెడ్డి, సంపత్‌రెడ్డి, రాము, నాగారపు, సాదుల ప్రవీణ్, నర్సింలు, బాల్‌నర్స్, అనిల్ పాల్గొన్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం తాడ్వాయి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్‌కు వినతిపత్రాని అందజేశారు. ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, నాయకులు వెంకట్‌రావు, శ్రీనివాస్ తదితరులున్నారు.

హాట్‌స్పాట్ల గుర్తింపు



రాజంపేట : రాజంపేట మండలంలో పలు ప్రమాదకర రోడ్డు ప్రాంతాలను గుర్తించినట్లు ఎస్సై సంపత్ తెలిపారు. మంగళవారం సీఐ సంపత్ కుమార్‌తో పాటు తహసీల్దార్ అనిల్ కుమార్, ఆర్అండ్‌బీ ఏఈ రవితేజ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల ప్రాంతాలను సందర్శించి నివారణ చర్యల కార్యాచరణ గురించి చర్చించినట్లు ఎస్సై సంపత్ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేటకు చెందిన మంత్రి అంజనేయులును మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు పరామర్శించారు. అంజనేయులు తల్లి మంత్రి తారాబాయి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు గ్రామంలోని అంజనేయులు ఇంటికి చేరుకొని ఆయనను ఓదార్చారు.

మాజీసర్పంచ్ కుటుంబానికి..

నాగిరెడ్డిపేట మండలంలోని ఎర్రకుంట తండాలో మాజీసర్పంచ్ మంగ్లీ కుటుంబాన్ని మంగళవారం మాజీఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. మంగ్లీ భర్త హరిలాల్ గత వారంరోజుల క్రితం గుండెపోటుతో మరణించారు.

దామరంచలో కంటి పరీక్షలు



బాన్సువాడ : బీర్కూర్ మండలం దామరంచలో మంగళవారం లయన్స్ క్లబ్ బీర్కూర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వృద్ధులకు, మహిళలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి మందులను అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల గాలయ్య, సభ్యులు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని అంకోల్ తండాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి టి దయానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా భోజనాన్ని పరిశీలించి, హాజరు పట్టికను తనిఖీ చేశారు. చిన్నారులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఎంపీవో రాము, జీపీ కార్యదర్శి, టీఏలు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

వాహనాల తనిఖీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని కామారెడ్డి – ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో మంగళవారం పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఏఎస్సై సంజీవులు, కానిస్టేబులు, హోంగార్డులు పాల్గొన్నారు.

స.హ. చట్టం అమలు చేయాలి

కామారెడ్డి అర్బన్ : డివిజన్‌లోని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం అమలుకు చర్యలు చేపట్టాలని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో చట్ట పరిరక్షణ కమిటీ మంగళవారం వినతి పత్రం అందజేసింది. సహ చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, న్యాయవాది బి.నాగభూషణం తదితరులున్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

కామారెడ్డి అర్బన్ : స్థానిక హనుమాన్ మందిర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీ, ప్రమోషన్లు పొందిన విష్ణుప్రియ, విజయ, సక్కుబాయి, మధుసూదన్‌రెడ్డిని విద్యార్థులు, టీచర్లు ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ సంజీవ్‌కుమార్, ఉపాధ్యాయులు మాధవి, సిద్ధిరాములు, రమేష్ తదితరులున్నారు.

ఆర్యసమాజ్ నూతన కార్యవర్గం ఎన్నిక

భిక్కనూరు : మండలంలోని జంగంపల్లి ఆర్యసమాజ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెన్నప్పగారి రాంరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా గంగుల జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గంగ వేద ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా గంగ మాణిక్య, కోశాధికారిగా కొత్త సిద్దరాములు, సహాయ కార్యదర్శిగా గండే శ్రీనివాస్ సలహాదారుడిగా గువ్వ బుచ్చయ్య ఎన్నికయ్యారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



బాన్సువాడ : వికలాంగుల సమస్యలు పరిష్కారించాలని మంగళవారం బాన్సువాడ ఆర్డీవో రమేశ్ రాథోడ్‌కు వికలాంగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు కుమ్మరి సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పింఛన్లు రూ. 6 వేలు ఇస్తామని ఇవ్వలేదని, వికలాంగులకు రూ.6 వేల పింఛన్ ఇవ్వాలన్నారు. వికలాంగులకు అంత్యోదయ కార్డులు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, వికలాంగుల హక్కుల చట్టం –2016ను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు దారం రాములు, ఫయాజ్, కిష్టయ్య ఉన్నారు.

ప్రతి మొక్కనూ కాపాడాలి..



భిక్కనూరు : మండలం కేంద్రంతో పాటు లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో మండల ప్రత్యేకాధికారి రజిత ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. అంతంపల్లి, పెద్దమల్లారెడ్డి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.